# శివరాత్రి ఫలితం!

రచన: "శ్రీ రవి"

సాధారణంగా లోకంలోవున్న ప్రతివాడికంటె నాది చాలా జాలిగుండె అని నా నమ్మకం! అందులో—ఆ శివరాత్రినాడు జట్కాలన్నీ కదిలిపోయి, ద్రాక్షారామంనుంచి కోటిపల్లి ఎలా చేరుకోగలనా అని జట్కాలకోసం వాపోతున్న కళ్ళతో చూస్తూన్న ఆ అమ్మాయిపై యేలా జాలి కలక్కుండా వుంటుంది?

"మీ కేమీ అభ్యంతరం లేకపోతే నా జట్కాలో రావచ్చు!" అన్నాను అన్ని జట్కాలు వెళిపోయి నా నాకుమాత్రం జట్కా దొరికింది గదా అన్న గర్వంతో.

పాపం, ఆ కొత్త అమ్మాయి బెదురుచూపులు చూస్తూ ఒకవిధంగా అంగీకారాన్నే సూచించింది. ఏజట్కా లేనప్పుడు నా జట్కాలోనన్నా రాకపోతే-అంతదూరం వచ్చి ఆ ద్రాక్షారంలో శివరాత్రిపూటా పడిగాపులు గాస్తుందేమిటి?...

జట్కా వెడుతోంది. ఆ అమ్మాయి యెవరో నాకు తెలీదు—నే నెవరో ఆమెకు తెలీదు. పోనీ, నే నామెను ముందుగా పలకరిద్దామంటే—ఏమనుకుంటుందో!... నేను మాట్లాడలేదు. ఆమెనా కన్నాను!

నిజానికి—అందమైన ముఖమే! నిగనిగ లాడుతూన్న శరీర కాంతికి మిసమిస లాడుతూన్న యవ్వనపు తళుకు బంగారానికి వన్నె పెట్టినట్లుంది. కాని ఆమెను అదేపనిగా చూస్తూంటే నన్ను రౌడీ కింద కట్టేస్తుందేమో! నాకెంత అవమానం!!

జట్కా కోటిపల్లి చేరుకుంది. నాకు మాటాడక తప్పిందికాదు.

"ఇక్కడ...యిక్కడ మీ కెవరేనా బంధువులున్నారా?"

"ఊహూఁ!"—అడ్డంగా తల వూపింది.

"అయితే యెక్కడ బసచేస్తారు?"

"అంతా యెక్కడచేస్తే నేనూ అక్కడే!"

నాకేమీ అర్థంకాలేదు.

"మీ కభ్యంతరం లేకపోతే నా బసలోనే వుండొచ్చు!" అనగలిగాను ధైర్యంచేసి.

మౌనంగా, అలాగే నన్నట్లుగా తలవూపింది.

జట్కావాడి కివ్వలసిన కిరాయి డబ్బులు పారేసి—యాత్రికుల కోసం కొత్తగా కట్టిన బసలలోకి వెళ్ళాం—ఓగదిలో నా బెడ్డింగూ ఆమె మూటా పడేసుకుని రేవుకి స్నానానికి బయల్దేరాం ఓరెండు మారుగుడ్డలు పట్టుకుని.

రేవంతా చాలా కలకలంగా వుంది. రకరకాల మనుష్యులు-రంగురంగుల స్త్రీలు-నాగరీకులు-పల్లె పడుచులూ అందరూ చాలా ఉత్సాహంగా స్నానాలుచేస్తున్నారు. మంత్రాల బ్రాహ్మలు చెవులు గింగురు పోయేటట్టు ఒక్కరి పక్కనుంచొని మంత్రాలు చదువుతూ—దక్షిణలు మొలల్లో కట్టుకుంటున్నారు. జంగందేవరలు గంటలు మోగించుకుంటూ పల్లెపడుచులచుట్టూ తిరుగుతున్నారు. గుళ్ళో గంటలు గణగణా మోగుతున్నాయ్! ఓం హరహర శంభో అని గుడిఅంతా శంకరనాదంతో


జమున మూలికామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, మొదలయిన చర్మవ్యాధులను మాన్పుటలో అసమానమై, హిందూదేశ మంతటా ఖ్యాతిగాంచినది. అన్నిచోట్ల దొరుకును

పెద్దడబ్బీ రు. 0-12-0 చిన్న డబ్బీ రు. 0-2-6

తయారుచేయువారు:

పి. శె. కెమికల్ వర్క్సు, గుంతకల్ (ఇండియా)

మారు మోగిపోతోంది. జంగపు భక్తులు శంఖాలు పూరిస్తున్నారు.

ఎంత సంతోషంగా వుంది! జన్మమెత్తినందుకు తప్పకుండా యిల్లాంటియాత్ర సేవించాల్సిందే!! అని నాలో అనుకుని పారవశ్యంతో నా పక్కనే వున్న ఆ అమ్మాయివేపు చూసాను. ఆమెకూడా నాపక్కచూసి చిరునవ్వు నవ్వింది.

మేముకూడా రేవులోకి దిగాము. ఇద్దరమూ ఒక్కసారి మునిగి లేచేటప్పటికి మా యిద్దరచుట్టూ ఓయిద్దరు మంత్రాల బ్రాహ్మలు ప్రత్యక్షమై ఏమిటో ఏకరు పెట్టేస్తున్నారు. వాళ్ళిద్దరికీ దక్షిణలు ముట్టజెప్పి యిద్దరినీ సాగనంపేసాను.

ఒక్క బుడగపెట్టి లేచి అన్నాదామె "దేవుడిలాగు నాకీనాడు మీరు కలిసారు గాబట్టి అందరిలాగే నేనుకూడా ఆనందంగా యాత్రచెయ్యగలుగుతున్నాను."

"అవును పాపం, ఒంటరిగా వచ్చారు! మీవారినెవ్వరినయినా వెంటబెట్టుకు రాలేకపోయారా?" అన్నాను నోటినిండా పీల్చిన నీటిని పుక్కిలించి ఊమ్మేస్తూ—


పరిచయం కలుగచెయ్యవలసిన

అవసరంలేని సిరా




జాబ్ కో ఫౌంట్ ఇన్క్


"ఎవరేనా ఉంటేగా?" అని మళ్ళా నీట్లోకి మునిగిపోయిందామె.

ఆమె దేహఛాయ మాత్రం నీట్లో నీడగా నాకు కనిపిస్తూనే వుంది. నీట్లో మునిగినప్పటి ఆమె కురుల నల్లదనం-ఆమధ్యని పాలమీగడవంటి ఆమె తెల్లని మొహం నీలాకాశంలోని చంద్రుణ్ణి మరిపిస్తూంది. ఆమె కట్టుకున్న తెల్లటిచీర నీటిమీద తేలుతూంటే నాలో నాకెందుకో తెలియని కదలిక కలిగింది. ఒళ్ళు గగుర్పొడిచింది. ఆమె వక్షోజాలు తామర పువ్వుల్లా నీటిమీద తేలుతూంటే ఆమెలో యెంత సౌందర్యం యిమిడివుందో అనుకున్నాను. ఇటువంటి యవ్వనాన్ని—యింత అందాన్ని కలిగివుండి "నాకెవరేనా ఉంటేగా?" అంది. నిజమేనా? భర్త ఏమయ్యాడు?

ఎన్నడూలేనిది నాలో చలనం కలుగుతూంది—ఉద్రేకం పుడుతూంది-"పరాయిస్త్రీని అంత నిదానంగా చూడకూడదు!!"-అని మళ్ళా సంబాళించుకున్నాను.

"స్నానమయింది—యింక గుళ్ళోకి వెళదాం!" అన్నాను ఆ ఉద్రేకావస్థనుండి తొలగిపోయే అభిప్రాయంతో.

"అలాగే వెళదాం!"—


ఇద్దరమూ గట్టెక్కి వళ్ళుతుడుకుంటున్నాము. ఆమె వళ్ళుతుడుచుకుంటున్నపుడు లిప్తకాలంలో ఆమె సౌందర్యం-యౌవ్వనం అంతానాకళ్ళపడింది. ఎలా చూడకుండా వుండగల్ను?

ఈ విధంగా యెంతమంది స్త్రీల యవ్వనం యిటువంటి స్థలాల్లో పరాయి పురుషులు చూట్టం లేదు? ఛా—తప్పు! ఇలాంటి పుణ్యక్షేత్రాలలో అలాంటి పాపపు తలంపులు కలక్కూడదు!—

ఇద్దరమూ మాతో పట్టుకొచ్చిన మారుబట్టలు కట్టుకుని అందరితోపాటు ఆ జనాన్ని తప్పుకుంటూ గుళ్ళోకెళ్ళాం! పళ్ళూ పత్రం పట్టుగుని.

"ఎంతజనం! తప్పిపోతారేమో—నా వెనకాలే రండి" అన్నా నామెతో.

ఇంతలో ఓపది పదిహేనుమంది ఒక్కతోపుగావచ్చి మామీద పడిపోయారు. ఆ తోపులాటలో ఆమె నామీదకి వాలిపోయింది. ఆ విశాల వక్షస్థలం నా శరీరానికి తాకగానే నా నరాల్లో



## టీ వేళ - సిక్కులకు

స్పార్టా దేశస్థుల జీవిత విధానమునే అనుసరించుటకు పురికొల్పబడిన సిక్కు మతస్థులుకూడా తేనీరు సేవించక యుండజాలరు.

సిక్కులు ముఖ్యముగా ఏవిషయమునైనను అనుభవమువల్ల తెలిసికొందురు. వారి ఆచారము తమ స్వంత అభిలాషను బట్టియుండును గాని, ఇది కేవలము అభ్యాసము, ఇట్లే చేయవలెనని వారెన్నడు తలపరు. కాబట్టి తేనీరు త్రాగుట వీరి ఆచారమైనట్లయిన వీరి జీవిత విధానమునకు తేనీరు అత్యావశ్యకమైనదని మేమూహించుచున్నాము.

విపరీత శీతోష్ణ ప్రదేశములలో, ముఖ్యముగా తమ ఉత్తర స్వస్థానములో తేనీరు ఉపశమనమును చేకూర్చునని వారు తెలిసికొని యున్నారు. పాలు పంచదారను కలిపిన వేడి తేనీటిని 'ఇత్తడి' లోటాలలోపోసి త్రాగుదురు. వేసవిలో చల్లదనమును, చైతన్యమును, చలికాలములో వెచ్చదనమును చేకూర్చును.

భారతదేశమునం దెల్లచోట్ల సిక్కులున్నారు. అయితే బ్రూక్ బాండ్ తాజా తేయాకు ఇంకా ఎక్కువ ప్రదేశములలో, పల్లెలలో కూడా లభించును.

# బ్రూక్ బాండ్

" రెండాకులు ఒక చిగురు "

చెప్పలేని బాధ కలిగింది. వేడిరక్తం ఉడుకెత్తి పొంగి ప్రవహించసాగింది.

గట్టిగా ఆమె చెయ్యి పట్టుకుని ఆ జనాన్నుండి తప్పించుకుని—సోమేశ్వర దర్శనం చేసుకుని మళ్ళా మా బసకు జేరుకున్నాం.

"పాపం, ఆ తోపులాటలో మీరు చాలా నలిగి పోయారు!" అన్నాను బెడ్డింగుపరుస్తూ.

"నేనే అన్న మాటేమిటి! మీరుమాత్రం నలిగి పోలేదూ?" అందామె తనమాటకి జేర్లబడుతూ.

"మా మాటకేం—యిల్లాంటివి మాకు పరిపాటే గాని—మల్లెపూవుకంటె సున్నితమయిన మీ శరీరం యెలా నలిగిపోయిందో చూడండి!" అన్నాను పక్క—మీద కూచుని.

"పోనీ లెండి—నా జీవితాని కామాత్రం సాను భూతి చూపినవారు యీనాటికయినా మీరు కనిపించారు!" అంది చాలా జాలికలిగేటట్టు.

నాకు నిజంగానే జాలేసింది. ఇంత యవ్వనంలో వున్న అమ్మాయికి యెవ్వరూ లేకపోవడమేమిటి?

"నిజంగా మీకీలోకంలో ఎవ్వరూ లేరూ?"

"అబద్ధమాడుతున్నా ననుకున్నారా?"

"అయితే...మీకు పెళ్ళికాలేదూ?"

"నా జీవితచరిత్రంతా మీరు వినాలని కోరిగా వుంటే చెబుతాను. మరి నన్నుచూసి హేళన చెయ్యకండేం?"

"ఎంతమాట, చెప్పండి! సావకాశంగా వింటాను!"

♦ ♦ ♦

"అసలు జన్మప్రకారం మేము బ్రాహ్మలమే—కాని మాతండ్రి క్రిస్టియన్ స్కూల్లో టీచరుగా వుండేవాడు. అతనికి ముప్ఫయియేళ్ళొచ్చిం తరవాత ఉద్యోగంలోంచి రిజైను చేసెయ్యమని, క్రిస్టియన్సు అయితేనేగాని 'ఆ స్కూల్లో పెర్మనెంట్ టీచర్సుగా వుండేందుకు అర్హతలేదని శాసించారట! అప్పటికి నేను పదిమిదేళ్ళ పిల్లని; లోకం యెటు వంటిదో నాకింకా తెలియని అజ్ఞానదశలో వున్నాను. నాతల్లి అంతకుముందే చనిపోయింది. నన్ను పోషించేటందుకు యీ మేష్టరీ వృత్తి తప్ప మానాన్నకింకో ఉపాధి యేమీ అవుపించలేదు. స్వమతాన్ని త్యజించటానికి అతనికి యిష్టం లేక పోయినా—నా కోసం—నా జీవిత పోషణకోసం—క్రిస్టియన్స్‌లో కలిసిపోయి స్వమతంనుండి—కులం నుండి వెలిపడ్డాడు. అయేటే నన్నొక క్రిస్టియన్ కుర్రాడికిచ్చి పెళ్ళిచేసాడు. నా దురదృష్టవశాత్తు ఆ కుర్రాడు మరుచటి సంవత్సరమే యీలోకాన్ని విడిచి దిగంతుడయ్యాడు. ఇటువంటి అవాంతరాలు—యిటువంటి కష్టాలు భరించలేక, బెంగపెట్టుకుని మంచంపట్టి ఆయేడే నా తండ్రి కూడా స్వర్గస్థుడయ్యాడు!

"దాంతో నాజీవితం మొదలు నరికిన అరిటి చెట్టులా గయ్యింది. చూడ చుట్టమూ—మొక్క దైవమూ లేక నేనొక్కత్తెను ఒంటిగా మిగిలి పోయాను. నా స్థితి నంతా హెడ్‌మాష్టరుగారమ్మాయి చూసి—కనికరించి తనింట్లో చేరదీసింది. కాని నా కెప్పుడూ దిగులుగానే వుండేది. ఎందుకు


## ఆనందవాణి

★

రచయితలు చాలామంది తాము పంపించే రచనలు ప్రకటింపబడతాయో లేదో తెలియక చాలా తహతహపడుతూ వుంటారు.

మీ రచనలతో బాటు పోస్టుబిళ్ళలు కూడా పంపిస్తే సాధ్యమైనంతత్వరలో, ప్రకటించేదీ లేనిదీ తెలియబరుస్తూ, ప్రకటించడానికి వీలులేనియెడల సదరు రచనలు త్రిప్పి పంపబడును.

ఆనందవాణికి ఏజంట్లు, చందాదార్లు మొదలయినవారు పంపించే మనియార్డర్లు వ్యక్తులపేర గాకుండా "మేనేజరు, ఆనందవాణి, నెం. 12, తంబుచెట్టి వీధి, మద్రాసు" అని వ్రాసి పంపవలెను.

జీవిస్తున్నానో నాకే అర్థంకాలేదు. శుభ్రమయిన వంశంలో పుట్టినప్పటికి–కులభ్రష్టత ప్రాపించింది గదా అనే విచారం యెక్కువగా నన్ను పీడించ సాగింది. ఎలాగో గడియొక యుగంలా ఇప్పటి వరకూ గడుపుకొచ్చాను.

"ఒక ఆదివారం హెడ్మాష్టరుగారు–భార్య తోకలిసి చర్చిలోకి వెళ్ళారు. వారమ్మాయి—జబ్బుగావుంటంచేత యింట్లోనే పడుక్కుంది. నే నామె మంచందగ్గరకు వెళ్ళి:

"అమ్మా! ఇంతవరకూ నన్ను చేరదీసి పోషించి నందుకు నీకిదే నా కృతజ్ఞత! ఇంతకన్న యెక్కువ నీకు నేనేమీ చెయ్యటానికి నాకు సమరతలేదు. నాకు సెలవు దయచెయ్యమ్మా! వెళ్తున్నాను" అన్నాను ఒక్క నమస్కారం పెట్టి.

ఆమె ఆశ్చర్యంతో మంచంమీద లేచి కూచుంది.

"ఎక్కడికి వెళ్తావు ?" ప్రశ్నించింది ఆతృతంగా.

"జీవితసమరంలో ఒంటిగా—ఏ కాకినై పోరాడేందుకు వెళ్తున్నాను. ఈ అనంత ప్రపంచ సాగరంలో శక్తున్నంతవరకూ యీది—యీది–చివరని మునిగిపోదామని వెళ్తున్నాను. నాకు సెలవిప్పించమ్మా!" అన్నా చాలా కరకు హృదయంతో.

ఆమె నాకు చాలా నచ్చజెప్పింది. బోధ పరిచింది, కాని అవన్ని నాతల కెక్కలేదు. వెళిపోతానని పట్టుపట్టి కూచున్నాను.

అప్పుడు పాపం, అంత నీరస స్థితిలోకూడా ఆమెలేచి తన పెట్టిలోంచి వందరూపాయిల నోటొకటి తీసి నాకిచ్చి చాలా ప్రేమ చూపింది.

ఆమె పాదాలు నాకళ్ళ కద్దుకుని–మనసారా ఆమెను లోలోనే దీవించి—

"ఈ కృతఘ్నురాల్ని మరిచిపో తల్లీ!" అని వచ్చేసాను. ఇది జరిగి యిప్పటికి సెల్లాళ్ళయింది."

◆ ◆ ◆

అని అంతవరకూ చెప్పి–ఆమె కనుకొలకుల్లో నిలచిన నీటిని తన చీర చెరగుతో తుడుచుకుంది.

ఆమె చరిత్రంతా విన్నాక నాకు హృదయమ్మూరిగా జాలేసింది. ఎందుకో ఆమెపై నాకు తెలియని అభిమానం కలిగింది. వెంటనే, ఆలోచించకుండా, అప్రయత్నంగా అనేసాను—

"నాతో వచ్చెయ్యి! నిన్ను నా జీవితభాగస్వామిగా చేసుకుంటాను!!"


30 బహుమానములతో 3 గడియారములు రూ. 3/8/0 లకు దొరకును.



మా రోజు సెంటెడ్ హేర్ ఆయిలు 4 సీసాలు 3-8-0 లకు కొను వారు ఒక రోల్డుగోల్డు గిల్టు డమ్మీ చేతి గడియారము, 1 సేఫ్టీ రేజరు, 1 అద్దము, 1 దువ్వెన, 1 సోపు, 1 మనీ బ్యాగ్, 52 చీట్లు, 4 తల పిన్నులు, 1 షేవింగు బ్రష్, 4 గుండీలు, 1 ఉంగరము, ఒక జత కాలి జోళ్లు (మీ పాదముల కొలత పంపండి.) ఒక జత బూట్సు లేస్, 2 చదరపు డమ్మీ చేతి గడియారములు, 1 నిబ్బుతో పేనా, 1 బ్లేడు, 1 టార్చి లైటు, చక్కెర కేళీలు బహుమానములు పొందెదరు.

ప్యాకింగ్ & పోస్టేజి 14 అణాలు.

పాకెట్ ప్రెస్

పేరు, విలాసము, లేబిల్సు ఇంట్లోనే సులభముగా అచ్చు వేసుకొనవచ్చును.




ప్రతి యింటిలో తప్పక యుండదగినది. నెం. 5 రూ. 2-6-0, నెం. 10 రూ. 3-4-0, నెం. 15 రూ. 4-4-0, స్పెషల్ రూ. 7-4-0. ప్యాకింగ్ & పోస్టేజి 14 అణాలు.

మీ పేరు, అడ్రెసు ఇంగ్లీషులో వ్రాయండి.

EASTERN WATCH Co.,
Post Box No. 12219, CALCUTTA. (A V)